కాంగ్రెస్‌కు ఓటేస్తే బీసీలు ఆగమే..!

బీసీల గొంతుక పార్లమెంటులో ఉండాల్సిందే..

బీసీ బిడ్డ కాసానిని గెలిపించుకుని తీరుతామంటున్న బీసీ సంఘాలు

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ ఆగమైపోతామని బీసీ సంఘాల నేతలు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మితే అధోగతిపాలవ్వడం ఖాయమని పేర్కొంటున్నారు. బీసీ కులాల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడంపై బీసీ సంఘాలు మండిపడుతున్నాయి. బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కే మా మద్దతు అంటూ ముక్తకంఠంతో నేతలు పేర్కొంటున్నారు. బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎంపీగా ఉంటే మన హక్కులను సాధించుకోగలుగుతామని చెబుతున్నారు. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను సైతం కలుపుకుని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని తీరుతామని స్పష్టం చేస్తున్నారు. బీసీల హక్కుల సాధనకు జీవితాన్ని ధారబోసిన కాసానికి ప్రతిఒక్కరూ అండగా నిలువాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించి రాజకీయాలకు అతీతంగా కాసాని గెలుపునకు కృషి చేస్తామని ఘంటాపథంగా చెబుతున్నారు.

- రంగారెడ్డి, మే 6 (నమస్తే తెలంగాణ)

బీసీ నేత కాసానిని గెలిపించుకుందాం

చేవెళ్ల ఎంపీగా బరిలో నిలిచిన బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటే బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. గతంలో ఎంపీలుగా ఇద్దరు నాయకులు పదవులు అనుభవించి, సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరారు. ఆ పార్టీలు బీసీలను చిన్నచూపు చూస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. – *వడ్ల విష్ణు, చందనవెల్లి(షాబాద్)*

పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపిస్తారు

చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో గత 40 ఏండ్లుగా బీసీ సమస్యలపై పోరాటం చేస్తూ, 96 బీసీ కులాలను ఏకం చేసిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. అలాంటి బీసీ నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ నుంచి చేవెళ్ల ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించడం సంతోషకరం. – *శ్రీశైలంగౌడ్, మక్తగూడ(షాబాద్)*

బీసీలందరూ ఒకేతాటిపైకి రావాలి

జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలు తమ సత్తా చాటుకునే సువర్ణావకాశం ఈ ఎన్నికల రూపంలో వచ్చింది. ఈ సందర్భంగా బీసీలందరూ ఒకే తాటిపైకి రావడం ఎంతో అవసరం. ఇన్నాళ్లు బీసీలను ఇతర పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వినియోగించుకోగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల జనరల్ స్థానంలో బీసీ అభ్యర్థి కాసానికి పార్టీ టికెట్ ఇవ్వడం మంచి నిర్ణయం.

– *మేడిద రాజేందర్, నస్కల్, పరిగి మండలం*

బీఆర్ఎస్‌లోనే బీసీలకు సముచిత స్థానం

బీఆర్ఎస్‌లోనే బీసీలకు సముచిత స్థానం లభిస్తుంది. రెండు జాతీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం బీసీల జపం చేస్తున్నాయి తప్ప ఏ మాత్రం ప్రేమ లేదు. ఈ ఎన్నికల్లో బీసీలకు సగం స్థానాలు కేటాయించడం ద్వారా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలపై పార్టీకి గల శ్రద్ధను ఆచరణలో చూపించారు. ఈ నేపథ్యంలో బీసీలకు న్యాయం చేయని, సముచిత స్థానం ఇవ్వని రెండు జాతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి. – *కె.బాలయ్య, ఇబ్రహీంపూర్, పరిగి మండలం*

బీసీ నాయకుడికి పట్టం కడుదాం

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుదాం. సౌమ్యుడు, ఉన్నత విలువలు కలిగిన నాయకుడిని పార్లమెంటుకు పంపిద్దాం. బీసీల సమస్యలు తెలిసిన వ్యక్తి కాసాని. బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడు. బీసీలను కూడగట్టడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి. అగర్భ శ్రీమంతులతో తలపడుతున్న బీసీ బిడ్డకు మద్దతు ఇద్దాం.

– *జమాల్పూర్ సునీతా బాల్‌రాజ్, జాతీయ బీసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి*

ఆగర్భ శ్రీమంతులకు బీసీ ఉద్యమ నేతకు పోటీ

ఆగర్భ శ్రీమంతులకు బీసీ ఉద్యమ నేతకు పోటీ జరుగుతున్నది. ఎన్నో సంవత్సరాల నుంచి బీసీలను ఏకం చేయడానికి కాసాని చేయని పోరాటాలు లేవు. రెండు రాష్ట్రాల్లో ఉన్న బీసీల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. మన గురించి పట్టించుకునేవారికి ఓట్లు వేయకుండా ఇతరులకు ఓట్లు వేస్తే జాతిని తాకట్టు పెట్టినట్లు అవుతుంది.

– *జయప్రద, తెలంగాణ ఆరె కటిక సంఘం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు*

బీఆర్ఎస్ వస్తేనే బీసీల సంక్షేమం

బీసీల సంక్షేమం, అభివృద్ధిని కోరే బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం. పార్లమెంట్‌లో బీసీల తరపున పోరాడేందుకు పోటీలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. ఈ ఒక్కసారి బీసీకి అవకాశం ఇద్దాం. బీసీలెవరూ అమ్ముడుపోకుండా మన జాతి బిడ్డను గెలిపించుకుందాం. కేసీఆర్‌కు కానుకగా అందిద్దాం. – *భాగ్యలక్ష్మి, శేరిలింగంపల్లి*

బురిడి కొట్టించే పార్టీలకు బుద్ధి చెబుదాం

మోసపూరిత హామీలతో మరోసారి గెలువాలనుకుంటున్న కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయం. అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరించే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నాం. – *దివ్య, శేరిలింగంపల్లి*

బీసీ నేతకు టికెట్ కేటాయించడం గర్వకారణం

బీసీల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్‌ను జిల్లా ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారు. పార్టీలకు అతీతంగా బీసీలందరూ కలిసి ఆయనను గెలిపించాలి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా పనిచేసి ఎన్నో అభివృద్ధి పనులు చేయడంతోపాటు మంచి పేరు తెచ్చుకున్న నాయకుడు జ్ఞానేశ్వర్. ఎన్నికల్లో బీఆర్ఎస్ 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించడం సంతోషకరం. – *శేఖర్, అత్తాపూర్*

కాసాని గెలుపు పక్కా..

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు పక్కా. బీసీ యువకులందరూ గత 20 రోజులుగా ఇంటింటికీ తిరిగి బీసీల మద్దతు కూడగడుతున్నాం. పార్టీలకతీతంగా ఆయనను గెలిపించుకుంటాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఒక్కసారి ఆలోచించి కాసానిని భారీ మెజార్టీతో గెలిపిస్తే బీసీల సమస్యలపై లోక్‌సభలో పోరాటం చేస్తారు. – *మణికంఠ, హైదర్‌గూడ*

బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేదిలేదు.

– *మల్లికార్జున్, వికారాబాద్*

బీసీల ఓట్లే అధికం

బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతూ రాజకీయాల్లో అవకాశం కల్పించడంలేదు. బీసీల ఓట్లే అధికంగా ఉన్నాయి. బీసీల ఓట్లతో ఎంతో మంది రాజ్యాధికారం చేపట్టారు. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. రాజ్యాధికారం కోసం బరిలో నిలుచున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది.

– *మల్లికార్జున్, వికారాబాద్*

బీసీలంతా ఏకతాటిపైకి..

ఈ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చారు. మా ఓటు మేమే వేసుకుంటాం. కాసాని 96 కులాల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే నాయకుడు. మా బలమేంటో అర్థమయ్యేలా చేసి చూపిస్తాం. బీసీ హక్కుల కోసం పాటుపడే నాయకుడు బీసీ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం.

– *లక్ష్మప్ప ముదిరాజ్, గౌతాపూర్, తాండూరు*

కేసీఆర్ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం. గ్రామాల్లో కేసీఆర్ నాయకత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసేందుకు ఓటర్లు నిర్ణయించుకున్నారు. ప్రజా సమస్యలపై పూర్తిగా పట్టున్న నాయకుడు కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చి ఆ వర్గాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నది. ఈసారి బీసీని గెలిపించుకోకపోతే వచ్చేసారి బీసీలకు ఏ పార్టీ టికెట్లు ఇవ్వదు.

– *నవీన్‌కుమార్, తాండూరు*

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్‌లోని ఆర్‌టీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన రోడ్డు షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాసానికి పట్టం కట్టండి..

- రేవంత్ మాటలు నమ్మితే ఏ ఒక్క హామీ నెరవేరదు..
- అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న కాంగ్రెస్..
- బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మకండి.. బీఆర్ఎస్‌ను గెలిపించండి
- దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సరికాదు..
- రోడ్డు షోలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ..
చిత్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

మాదాపూర్, మే 6: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్‌కు అత్యధిక మెజార్టీని అందించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సోమవారం రాత్రి కొండాపూర్‌లోని ఆర్‌టీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన రోడ్డు షోలో కేటీఆర్ .. స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు రుణపడి ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు నమ్మకుండా బీఆర్ఎస్‌కు అత్యధిక సీట్లను అందించిన ప్రజలకు పార్టీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. 10 నుంచి 12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కు అప్పజెప్పండి, రాబోయే ఆరు నెలల్లో కేసీఆర్ తిరిగి తెలంగాణను శాసిస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణ ప్రజలకు నోటికి వచ్చిన ఉచిత హామీలను ఇచ్చి మోచేతికి బెల్లం పెట్టినట్లు చేసిందన్నారు. దేశంలోనే అత్యంత సామరస్యంగా ఉండే నగరాల్లో హైదరాబాద్ ఒకటని, అటువంటి హైదరాబాద్‌ను మోడీ ఆగం చేసేందుకు కుట్ర చేస్తున్నట్లు తెలిపారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్నడు మతం పేరుతో రాజకీయాలు చేయలేదని ప్రజలకు చెప్పారు.

మేము బీజేపీలో కలుస్తామని రాహుల్ గాంధీ లాంటి వాళ్ళు అంటున్నారు.. వాళ్ల మాటలు నమ్మవద్దని, మేము బీజేపీతో కలిస్తే మా చెల్లెలు కవిత 50 రోజులు జైల్లో ఉంటుందా అని అడిగారు. బీజేపీతో పోరాడుతున్న వాళ్లలో కేసీఆర్, కేజ్రీవాల్, స్టాలిన్‌లు మాత్రమే అన్నారు. ఒక ఆర్ఎస్ఎస్ వ్యక్తి తెలంగాణ ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రాహుల్ మార్గంలో నడవడం లేదని, మోడీ మార్గంలో నడుస్తున్నాడని అన్నారు. రేవంత్‌రెడ్డిని నమ్ముకుంటే ఏ ఒక్క హామీ నెరవేరదన్నారు. ఎమ్మెల్యే గాంధీకి జోడీదారుని ఇవ్వండని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసానికి ప్రజలు పట్టం గట్టాలని, అత్యధిక మెజార్టీని అందించి ఆశీర్వదించాలని చెప్పారు.

బీజేపీకి ఎందుకు ఓటు వేయాలంటే మేం రామ మందిరం నిర్మించామని చెబుతారు... గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ యదాద్రి నిర్మాణం చేయలేదా అని అన్నారు. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సరికాదన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాసానికి ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, హఫీజ్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్, చందానగర్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత ఇమామ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, మే 6 : కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇమామ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ..కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటర్లు తగు గుణపాఠం చెబుతారని , గులాబీ జెండాకు తమ మద్దతును తెలిపి హ్యాట్రిక్ విజయాన్నందించబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సాంబశివ రావు, జంగయ్య యాదవ్, శ్రీనివాస్, కరీం, శ్రీనివాస్, రాజు, సాంబయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి.. ఆదరించండి

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ముమ్మర ప్రచారం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న బీఆర్ఎస్ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 6 : కేపీహెచ్‌బీ కాలనీలో జరిగిన అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్‌ను ఆదరించి.. పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు కోరారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని వసంతనగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేపీహెచ్‌బీ కాలనీలో కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని.. చేసిన పనులు కండ్లముందే కనిపిస్తున్నాయన్నారు. మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, రాజేశ్‌రాయ్, జనగాం సురేశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గోపి, నాగేశ్వర్‌రావు, నర్సింగరావు, ప్రతాప్, ప్రేమానందగౌడ్, రాజు, గణేశ్‌నాయక్, కచిన్, భవానీ, భారతి, రమాదేవి, మల్లికాంబ, పద్మారెడ్డి పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో..

చేసిన అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, బొట్టు విష్ణు, సంతోష్‌యాదవ్, అభిలాష్,నేతలు పాల్గొన్నారు.

రాగిడిని గెలిపించుకుందాం..

బాలానగర్, మే 6 : మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ అన్నారు. సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ, కుమ్మరిబస్తీ, యాదవబస్తీలలో ఇంటింటికి తిరుగుతూ పార్టీకి ఓటువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, శ్రీనివాస్, విశ్వనాథం, బ్రహ్మచారి, శ్రీధర్ యాదవ్, పుష్పమ్మ, నరసమ్మ, చంద్రశేఖర్, నాయకులు జంగయ్య, ఉదయ్, మల్లేశ్ యాదవ్, యాదగిరి పాల్గొన్నారు.

బాలానగర్ డివిజన్‌లో..

బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం డివిజన్ పరిధిలోని దిల్‌కుశ్‌నగర్‌లో పర్యటించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి.. మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మందడి సుధాకర్‌రెడ్డి, రత్నం, నాగేందర్‌గౌడ్, ఎడ్ల ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు తథ్యం

అల్లాపూర్, మే 6 : మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగం దీమా వ్యక్తం చేశారు. సోమవారం డివిజన్ పరిధి, రాజీవ్‌నగర్‌లో కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుతథ్యమన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

దుండిగల్, మే 6 : మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసీ) పరిధిలోని 33వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కో-ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్‌రెడ్డి, నేతలు దశరథ్, భిక్షపతి, ముత్యాలు, రమేశ్‌తో పాటు మహిళా నాయకులు పాల్గొన్నారు.

బాలాజీనగర్ డివిజన్‌లో..

కేపీహెచ్‌బీ కాలనీ, మే 6 : మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబు రావు అన్నారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్‌లోని కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో అనితాశ్రీపాల్, అరుణాశెట్టి, యాదుల్, భాస్కర్‌రావు, వెంకట్‌రావు, లీడర్‌బాబు పాల్గొన్నారు.

వాకింగ్ చేస్తుండగా..చైన్ స్నాచింగ్

కేపీహెచ్‌బీ కాలనీ, మే 6 : మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఓ మహిళ మెడలో నున్న బంగారు గొలుసును బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసుల వివరాల ప్రకారం..నగరంలోని కొలన్ రాఘవరెడ్డి గార్డెన్ సమీపంలోని మహాలక్ష్మి ఎస్టేట్స్‌లో ఉప్పల శైలజ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నివాసం ఉంటుంది. సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ కోసం ఇంటినుంచి బయలుదేరి ముంబై జాతీయ రహదారివైపు నడుస్తున్నది. ఈ క్రమంలో వెనక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని బంగారు గొలుసును తస్కరించడానికి ప్రయత్నించగా ఆమె ప్రతిఘటించింది. పుస్తెలు ఆమె చేతిలో మిగిలిపోగా.. 6 తులాల బంగారు గొలుసును తెంపుకుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

దుండిగల్, మే 6: గుర్తు తెలియని వ్యక్తి చెరువులో శవమై తేలాడు. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం ...నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చెత్త సేకరణ కార్మికుడిగా పనిచేస్తున్న రవి సోమవారం ఉదయం 10గంటల ప్రాంతంలో బాచుపల్లిలోని బైరుని చెరువు వద్దకు వెళ్లగా,చెరువునీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం తేలియాడుతూ కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు. సుమారు 35-40ఎండ్లు ఉంటాయని, ఒంటిపైనా,చేతులకు,మొహంపైన బొల్లి మచ్చలు ఉన్నాయని తెలిపారు. గట్టుపైనా మృతుడికి సంబంధించిన నలుపు రంగు చొక్కా,బ్లూ కలర్ జీన్స్,చెప్పులు జోడు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

బైక్ ఢీకొని పాదచారికి తీవ్ర గాయాలు

దుండిగల్,మే 6 : రోడ్డు దాటుతున్న వ్యక్తిని బైక్ ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సూరారం పోలీసుల వివరాల ప్రకారం... నర్సాపూర్, వెంకట్రావ్‌పేటకు చెందిన లకావత్ శేఖర్ స్థానికంగా స్క్రాప్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. సోమవారం జీడిమెట్లకు వెళ్లి.. తిరిగి నర్సాపూర్-బాలానగర్ ప్రధానరహదారి, జీడిమెట్లలోని హెటిరో పరిశ్రమ వద్ద నడుచుకుంటూ రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో వేగంగా వచ్చిన బైక్ అతడిని ఢీకొట్టగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు అతడిని సూరారంలోని మాల్లారెడ్డి వైద్యశాలకు తరలించారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

దుండిగల్/మియాపూర్ , మే 6: రాంగ్‌రూట్ వాహనదారులు ప్రయాణిస్తే శిక్ష అనుభవించాల్సి వస్తుందని మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ అన్నారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీఎన్ఆర్ కాలేజీ వద్ద రాంగ్ రూట్‌లో వస్తున్న 10 ద్విచక్ర వాహనాలను, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌డీఎఫ్‌సీ యూటర్న్ లేబర్ అడ్డా వద్ద రాంగ్ రూట్‌లో వస్తున్న ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు. అనంతరం వాహనాలను మియాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి వాహనదారులపై కేసు నమోదు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్ఐలు సుభాశ్, మల్లేశ్, నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతి

ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్

ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలను గజమాలతో స